ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -323 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం14 అక్టోబర్ 2025

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

## సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు




**ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి**

**రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం**

**వారు పడ్డ కాష్టాలన్నీ గుర్తున్నాయి**

**వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదే**

అమరావతి, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**
దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. మిగతా 2లో...

# ప్రధాని మోడీతో చంద్రబాబుభేటీ

## ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం



న్యూఢిల్లీ,, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరపున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# జోగి రమేశ్ చెబితేనేచేశా

## నకిలీ మద్యం కేసులో సంచలనం...



**జోగి రమేశ్ చెబితేనే చేశానన్న జనార్ధన్ రావు**

**టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆరోపణ**

**జోగి రమేశే సొంత మనుషులతో లీక్ చేయించారని వెల్లడి**

**బెయిల్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేశారని వీడియోలో ఆవేదన**

అమరావతి, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**
నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన నిందితుడు జనార్దన్ రావు... మాజీ మంత్రి జోగి రమేశ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జోగి రమేశేనని, ఆయన ఆదేశాల మేరకే తాను నకిలీ మద్యం తయారు చేశానని ఒక వీడియో ద్వారా తెలిపారు. మిగతా 2లో...

# విశాఖ సీఐఐ సదస్సు: జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

**నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు**

**విజయవంతం చేసేందుకు ఇప్పటికే రంగంలోకి దిగిన మంత్రి లోకేశ్**

**జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, నేతలకు ఆహ్వానాలు**

**ముఖ్య అతిథిగా ప్రధాని మోదీని ఆహ్వానించాలని నిర్ణయం**

**పెట్టుబడుల ఆకర్షణ, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంపే లక్ష్యమన్న సీఎంద**

**సదస్సుకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే అవకాశం**

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. మిగతా 2లో...




# హాస్టళ్లకు రూ.60 కోట్లు

**భోజనం, జీతాలు, సదుపాయాలు, మరమ్మతులకు కేటాయింపు**

**విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్**

**వైద్య కళాశాలలతో హాస్టళ్లకు లింక్**

**విద్యార్థులకు వైద్య పరీక్షలుఆహార నాణ్యత తనిఖీ**

**సంక్షేమ వసతి గహాల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**




హైదరాబాద్ **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**
ఎస్సీ , ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గహాల్లో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.60 కోట్లు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ చార్జీలు , తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ హాస్టళ్లకు కేటాయిం చిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు.
మిగతా 2లో...

# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

**జూబ్లీహిల్స్ 20 వేల దొంగ ఓట్ల నమోదు**

**: ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు**




# సిబిఐ విచారణ

**కరూర్ తొక్కిసలాట ఘటన**

**సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం**

**జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు**




# ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

## పార్లమెంటులో ప్రసంగం..స్వాగగించిన ఎంపిలు

### ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు

టెల్అవీవ్,**అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**హమాస్‌తో యుద్ద విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో...



# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

**పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం**

**ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం**

న్యూఢిల్లీ, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**
రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను మిగతా 2లో...



# హాస్టళ్లకు రూ.60 కోట్లు



(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన , బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగిం చాలని సూచించారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫారాలు, పుస్తకాలు సకాలంలో అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలనీ, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధారించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు వైద్య కళాశాలలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలనీ, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు , సిబ్బంది జీతాలు , డైట్ చార్జీలు , నిర్మాణంతోపాటు ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ వ్యయం, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ముఖ్యమంత్రి ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలనీ, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ఆదేశించారు. సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగుల శాఖల అధికారులు జ్యోతి బుద్ధప్రకాష్ , బి. షఫియుల్లా, అనితా రామచంద్రన్, క్షితిజ, నిర్మల, క్రాంతి, వెస్లీ, కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి





(మొదటి పేజీ తరువాయి)

రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన



(మొదటి పేజీ తరువాయి)

డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# జోగి రమేశ్ చెబితేనే చేశా

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆయన ఆరోపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. జనార్దన్ రావు కథనం ప్రకారం, గత ప్రభుత్వ హయాంలోనే తాము నకిలీ మద్యం తయారు చేసినప్పటికీ, ప్రభుత్వం మారడంతో ఆపేశామని తెలిపారు. అయితే, టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేందుకు జోగి రమేశ్ తమను మళ్లీ ప్రోత్సహించారని వెల్లడించారు. "ముందుగా ఇబ్రహీంపట్నంలో ప్లాన్ చేశాం. కానీ, చంద్రబాబుపై బురద జల్లాలంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సరైన ప్రదేశమని జోగి రమేశ్ చెప్పారు. ఆర్థిక సాయం కూడా చేస్తామని హామీ ఇచ్చారు" అని జనార్దన్ రావు వివరించారు. ఈ పథకంలో భాగంగా తనను ఆఫ్రికాలోని తన మిత్రుడి వద్దకు పంపించారని పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారాన్ని బయటపెట్టింది కూడా జోగి రమేశేనని జనార్దన్ రావు ఆరోపించారు. "ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తన మనుషులతోనే జోగి రమేశ్ లీక్ ఇచ్చారు. రైడ్‌కు ముందురోజు ఇబ్రహీంపట్నంలో సరుకు పెట్టించి, ఆ తర్వాత సాక్షి మీడియాకు సమాచారం ఇచ్చి రైడ్ చేయించారు. అనుకున్నట్లే చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది" అని ఆయన అన్నారు. జోగి రమేశ్ తనను మోసం చేశారని జనార్దన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఆఫ్రికా నుంచి రావొద్దని, బెయిల్ తానే ఇప్పిస్తానని నమ్మబలికారు. కానీ చివరకు హ్యాండ్ ఇచ్చి, ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేని నా సోదరుడిని కూడా ఇరికించారు. చిన్నప్పటి నుంచి పరిచయం ఉన్నప్పటికీ నన్ను మోసం చేయడంతోనే బయటకు వచ్చి నిజాలు చెబుతున్నాను" అని జనార్దన్ రావు వీడియోలో పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనార్దన్ రావు వెల్లడించిన వివరాలు ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారాయి.

# కరూర్ తొక్కిసలాట ఘటన

# సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# విశాఖ సీఐఐ సదస్సు: జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు.

ఈ సదస్సు సన్నాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని, సరికొత్త ఆలోచనలకు ఇది వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈవోలను కూడా సదస్సుకు పిలవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సులో మొత్తం 13 సెషన్లు నిర్వహించనున్నారు. ఇందులో రక్షణ, ఏరోస్పేస్, హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి. జీ20 దేశాలతో పాటు యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి దాదాపు 40 దేశాల ప్రతినిధులు, 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మందికి పైగా దేశ, విదేశీ సీఈవోలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ఈ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో కూడా విశాఖలోనే సీఐఐ సదస్సులు జరిగాయి. ఇప్పుడు నాలుగోసారి కూడా విశాఖే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

## : ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్ ,**అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దొంగ ఓట్ల నమోదు, కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై పార్టీ సీనియర్ నేతలతో కలిసి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమం చేస్తుంటే%ా% ఇక్కడ మాత్రం చోరీ ఓట్లతో గెలవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒకే ఇంట్లో 50 దొంగ ఓట్లను నమోదు చేసిన ఘటనపై ఆధారాలను ఎన్నికల సంఘానికి సమర్పించినట్టు తెలిపారు. మొత్తం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ 20వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని ఆరోపించారు. ఒక్కొ వ్యక్తికి మూడు ఎన్నికల గుర్తింపు కార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇష్టా రాజ్యంగా నిధులు వెచ్చించి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలకు తాయిలాలు అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులందరూ జూబ్లీహిల్స్‌కు మకాం మార్చి ప్రజలను ప్రలోభ పెడుతున్నారని విమర్శించారు. దొంగ ఓట్లతో పాటు అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం14 అక్టోబర్ 2025

# జీ ఎస్ టీ తగ్గింపుతో ప్రజల్లో ఆనందం.!

## ప్రధాని మోదీ రాకతో ఊపందుకోనున్న పారిశ్రామిక ప్రగతి. ప్రధాని మోదీ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ ఏర్పాట్లు.

**జన సమీకరణకు" కూటమి" కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**సొంత కుటుంబాల్లోని కార్యక్రమంలా భావించి పనిచేయాలని పిలుపునిచ్చిన ప్రత్యేక పరిశీలకులు.జిల్లాలో ప్రధాని పర్యటనకు జన సమీకరణ ఏర్పాట్ల పై నంద్యాల లో సన్నాహక సమావేశం.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబరు13:**
కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం జీ ఎస్ టీ తగ్గించడంతో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నెలకొని ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.నంద్యాల జిల్లా శ్రీశైలం క్షేత్ర సందర్శన, కర్నూలు జిల్లా నన్నూరు వద్ద భారీ బహిరంగ సభ ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బహిరంగ సభకు జన సమీకరణ పై సన్నాహక సమావేశం సోమవారం జరిగింది.రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నేతృత్వంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తో జన సమీకరణ ఏర్పాట్లపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన సమావేశానికి పరిశీలకులుగా పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, నంద్యాల అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఆలం నరస నాయుడు హాజరయ్యారు. తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీల బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి ఇన్చార్జిలు,నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25,000 మందికి పైగా జన సమీకరణ కోసం నంద్యాల మున్సిపాలిటీలోని వార్డుల వారీగా,నంద్యాల మండలం, గోసుపాడు మండలాల్లోని అన్ని గ్రామాల వారీగా ప్రత్యేకంగా బస్సులు, వాహనాలు కేటాయింపు, భోజన సౌకర్యం, సభా స్థలం వద్దకు చేరిక, తిరిగి అక్కడినుండి సొంత ప్రాంతాలకు చేరవేత పై అన్ని మౌలిక సదుపాయాలతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ప్రధాని పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో ప్రజలపై తగ్గిన భారం తో ప్రజల్లో ఆనందం నెలకొని ఉందన్నారు.జీఎస్టీ బహిరంగ సభకు కర్నూలుకు రావాలని,ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సందర్శనకు రావాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించడం, ప్రధాని పర్యటన ఖరారు అవడంతో ఉమ్మడి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని మంత్రి ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు .ప్రధాని మోదీ పర్యటన ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులుగా మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు కార్యకర్తలు బాధ్యతగా కలిసికట్టుగా పనిచేసి ప్రధాని మోదీ పర్యటన బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.నంద్యాల నుంచి భారీగా జన సమీకరణ చేపట్టి ప్రధాని పర్యటన విజయవంతం చేయాలని నియోజకవర్గ జన సమీకరణ ఏర్పాట్ల ప్రత్యేక పరిశీలకులు పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు,శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు ఆలం నరస నాయుడు లు పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశంలో జన సమీకరణ పై కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు ప్రసంగించారు.పట్టణంలో వార్డుల వారీగా,గ్రామాల వారీగా ఎన్ని బస్సులు, ఏ టైంలో ప్రారంభమవుతాయనే విషయంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారని, అధికారుల క్షేత్రస్థాయి ఏర్పాట్లకు కూటమి పార్టీలోని మనమంతా నిలబడాలని సూచించారు.ప్రధాని సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రవాణా, ఆహార సదుపాయం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎవరు పిలిచినా పిలవకపోయినా ఇది మన సొంత కుటుంబాల్లోని కార్యక్రమంగా భావించి కూటమి కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల నియోజకవర్గం నుంచి కూటమి పార్టీ నేతలు, గ్రామాలు వారిగా టార్గెట్ పెట్టుకుని జన సమీకరణ చేయాలని పేర్కొన్నారు.ప్రధాని మోదీసభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సూచించారని అందుకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా అధికార యంత్రాంగంతో కలిసి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో భాగస్వామ్యం అవ్వాలని పరిశీలకులు పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ పర్యటనకు క్షేత్రస్థాయి ప్రజల నుంచి కూడా ఊహించని స్పందన, అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందన్నారు.ప్రధాని సభకు తరలి వచ్చే మహిళలు,యువత, వృద్ధులకు తగిన విధంగా రవాణా,ఆహార ఏర్పాట్లు,రవాణా, ఆహారం, తాగునీరు వంటి సదుపాయాలు విషయంలో ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు. జన సమీకరణ ఏర్పాట్లపై కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రసంగించారు. నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన ప్రధాని మోదీ పర్యటన సభ విజయవంతం కోసం సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్, మార్కుఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు,బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, కశెట్టి కృష్ణమూర్తి,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మనీయార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి,కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి.

**పిజిఆర్ఎస్ కు 188 దరఖాస్తులు.**

**జిల్లా రెవెన్యూ అధికారి రాముునాయక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 13:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం



నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీలు క్లియర్ చేయాలన్నారు.
ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1.నంద్యాల జిల్లా, డోన్ మండలం, డోన్ గ్రామానికి చెందిన రమీజా నాకు ముగ్గురు పిల్లలు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుచున్నారు. తల్లికి వందనం పథకం కింద నా అకౌంట్ కు డబ్బులు జమ కాలేదు దయచేసి నాకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు.
2.నంద్యాల మండలం, కందికాయపల్లి గ్రామానికి చెందిన పి .వెంకటసుబ్బయ్య తనకు ముగ్గురు కుమారులు ఉన్నారు ముగ్గురికి వివాహం అయింది. వీరిని రేషన్ కార్డు నుంచి డివైడ్ చేసి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయదరని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు.
3.నంద్యాల మండలం, అంబులదిన్నె గ్రామానికి చెందిన ఎల్ బాల పోలయ్య, హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు అయిందని ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరు కాలేదని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు.
4)రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన కె .నారాయణరెడ్డి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని డి ఆర్ ఓ కు అర్జీ సమర్పించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 188 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# పబ్బతి చిన్మయి మరిన్ని విజయాలు సాధించాలి

**-మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** ఫెన్సింగ్ లో ఏషియన్ గేమ్స్ నందు సత్తా చాటిన పబ్బతి చిన్మయి శ్రేయ అంతర్జాతీయంగా మరిన్ని విజయాలు సాధించాలని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ఆకాంక్షించారు. సోమవారం పద్మావతి నగర్ లోని ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు బిల్డర్ పబ్బతి వేణుగోపాల్ స్వగృహానికి మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్, శప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి యువ నాయకులు ఎన్ ఎండి ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలియాస్ ,శమీముల్లా తదితరులు విచ్చేశారు. అనంతరం ఎన్ ఎం డి ఫరూక్ ఫెన్సింగ్ క్రీడాకారుని పబ్బతి చిన్మయి శ్రేయతో ఫెన్సింగ్ క్రీడా మరియు ఎక్కడ కోచింగ్ తీసుకున్నారు. వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఫెన్సింగ్ క్రీడలో నంద్యాల జిల్లా కీర్తిని అంతర్జాతీయంగా మారు మోగేలా చేశావని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.పబ్బతి వేణుగోపాల్, అడ్వకేట్ అపర్ణ దంపతులు మంత్రి ఎన్ ఎండి ఫరూక్ షాప్ చైర్మన్ రవి నాయుడు టిడిపి నాయకులు ఎన్ ఎండి ఫిరోజ్ లను సత్కరించారు.

# భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు నంద్యాల సిద్ధం కావాలని భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 13:**
ఈ నెల 16వ తేదీన భారతదేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఉమ్మడి నంద్యాల%-%కర్నూల్ జిల్లాల పర్యటనను పురస్కరించుకుని, నంద్యాల మునిసిపల్ టౌన్ హాల్లో కూటమి నేతల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లాకు వస్తున్న నరేంద్ర మోడీ కి జిల్లా ప్రజలందరూ ఘనస్వాగతం పలకాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంతో రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న అడుగులను ఆయన ప్రశంసించారు.భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, "సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడం ప్రజల





విశ్వాసానికి నిదర్శనం. ఈ విజయానికి రాష్ట్ర నాయకత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా కారణం" అని అన్నారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 16న కర్నూలు జిల్లా నన్నూరులోని రాగమయూరి వెంచర్ వద్ద భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభకు నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలు విస్తృతంగా




హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు పరిశీలకులుగా వచ్చిన ప్రత్తిపాడు శాసన సభ్యులు బుర్లా రామాంజనేయులు, శాప్ ఛైర్మెన్ అనిమి రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆలం నరసానాయందు, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, జనసేన నంద్యాల సమన్వయకర్త సుధాకర్, జిల్లా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:**
నంద్యాల జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం రెండూ ఒకేచోట ఉంటూ భూమికి నాభిలా భకైలాసంగా విరాజిల్లుతూ నిత్య పూజలు అందుకుంటూ రాష్ట్రంలోనే రెండవ ప్రముఖ పుణ్య క్షేత్రంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధి చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు.ఈ బహిరంగ సభ సుమారు 3 లక్షలకు పైగా ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రాయలసీమ, ఉమ్మడి కర్నూలు జిల్లా, ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అనుచరులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## హుండీ ద్వారా 63. 84 లక్షల ఆదాయం.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 13:** మహానంది దేవస్థానం నకు సోమవారం హుండీ లెక్కింపు ద్వారా 63, 84, 938 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. క్షేత్రంలో వెలసిన ఉభయ దేవాలయాలకు సంబంధించి62,81,323 రూపాయలు, అన్న ప్రసాద వితరణకు సంబంధించి7,8050 గో సంరక్షణకు సంబంధించి రూపాయలు 25 525 ఆదాయం వచ్చిందని ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు ఆలయ సూపరిండెంట్ నీలకంఠ రాజు, మల్లయ్య ,సుబ్బారెడ్డి ఇతర ఆలయ సిబ్బంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం. చేయాలని అధికారులతో మంత్రి ఎన్.ఎండి ఫరూక్ సమీక్ష.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** ఈ నెల 16వ తేదీన కర్నూల్ జిల్లా, నన్నూరు టోల్ ప్లాజా దగ్గర గల రాగ మయూరి వెంచర్ల వద్ద జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీభారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి ఫరూక్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలు, జన సమీకరణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై మంత్రి ఫరూక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 13:** మండలం నరసాపురం సమీపంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన ముకుందాపురం సంజీవరా యుని కుమారుడుటీవీ9 ప్రసాద్ తమ్ముని వివాహ కార్యక్ర మానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో శి రివెళ్ళ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ స్టేట్ వారియర్ సభ్యులు ఉల్లి సుబ్బయ్య మరియు కేసి కెనాల్ డబ్ల్యూ సి చైర్మన్ చిలకల రాము పుల్లయ్య, మెట్ల భాస్కర్ వారితోపాటు, శిరివెళ్ళ మండల మైనారిటీ నాయకులు జీక్రియ బ్రదర్స్ వీరితోపాటు శిరివెళ్ళ టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉల్లి ప్రసాద్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కార్య నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలే కాకుండా ఇతర వాయిద్యాలతో స్వాగతం పలికారు.మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలు రకాలైన వంటకాలతో మంచి ఆతిథ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతో షాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాలలో బంధుమిత్రులు స్నేహితులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం.

### డాక్టర్ మందుల రామకృష్ణ.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల అక్టోబర్ 13:** ఈనెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు పివిఎన్ మాధవపాల్గొనున్నారని అన్నారు. పీఎం నరేంద్ర మోడీ సభను బాధ్యతగా తీసుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

## పాథాలజీ పితామహుడు శాస్త్రవేత్త రుడాల్ఫ్ విర్చో సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 13:**
డోన్ పట్టణంలో డోన్ ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ సుకుమార్ అధ్యక్షతన పాథాలజీ పితామహుడు శాస్త్రవేత్త రుడాల్ఫ్ విర్చోగారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనీష్, డాక్టర్ ప్రవళిక, డాక్టర్ వీణ, డాక్టర్ షాజియా, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ సుకుమార్ సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.
రుడాల్ఫ్ విర్చో"ఆధునిక రోగ విజ్ఞాన పితామహుడు ఈయన 13 అక్టోబర్ 1821 జన్మించారు. అప్పర్ సిలేసియాలో 1847%-%1848 టైఫస్ మహమ్మారిపై ఆయన చేసిన పరిశోధన జర్మనీలో ప్రజారోగ్యానికి పునాది వేసింది లుకేమియా, కార్డోమా, ఓక్రోనోసిస్, ఎంబోలిజం మరియు థ్రాంబోసిస్ వంటి వ్యాధులను మొదటగా వర్ణించి, పేరు పెట్టింది విర్చో అతను న్యూరోగ్లియా అజెనిసిస్, పరెన్చైమా, ఆస్టియోయిడ్, అమిలాయిడ్ డీజెనరేషన్ మరియు స్పైనా బిఫిడా వంటి జీవ సంబంధమైన పదాలను సృష్టించిన మహనీయులు ఈయన 5 సెప్టెంబర్ 1902 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరిండెంట్డాక్టర్ రాంబాబు, డాక్టర్ సుకుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.అలాగే ప్రజలు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు.ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ,డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ సుకుమార్ తెలిపారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టాలని కదం తొక్కిన మహిళలు..!







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కల్తీ మద్యం వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని, కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వైఎస్ఆర్సిపి మహిళ నేతలు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా సంఘాల మహిళలు ప్రజాప్రతినిధులు, పట్టణంలోని మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి వినతిపత్రం అందజేశారు. నకిలీ మద్యాన్ని అరికట్టాలని మహిళల పుస్తెలతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆడుకుంటున్నాడని, మహిళల చిన్నారుల వృద్ధుల మానప్రాణాలను కాపాడాలని, రక్షణ కల్పించాలని నంద్యాల మహిళలు వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి మహిళలు నాయకులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తూ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. ఎక్కడైనా మంచినీరైన దొరకకపోవచ్చు కానీ ఈ కూటమి ప్రభుత్వంలో మద్యం మాత్రం అడుగడుగునా ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగానే లభ్యమవుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి అనేకమంది అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోయారని, కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వీటన్నిటిని చూస్తూ ఎక్సైజ్ శాఖ మంత్రి చోద్యం చూస్తూ ఉండటం సరికాదని, కల్తీ మద్యం నియంత్రించలేని మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడి లేదు గుడి లేదు ఎక్కడైనా మద్యం దొరుకుతుందని, అడుగడుగునా బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం సేవించిన వారు మహిళలను వేధింపులకు గురి చేస్తూ హత్యలు, అత్యాచారాలు, దాడులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటువంటి నకిలీ మద్యాన్ని నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మద్యం తాగిన వ్యక్తులు విచక్షణ కోల్పోయి తల్లి , చెల్లి కానరాక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని వాపోయారు. ముఖ్యంగా చిన్నారులపై అత్యాచారాలకు ఒడిగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతున్నదని, కూటమి ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించలేని పరిస్థితికి వచ్చిందని, పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. కల్తీ మద్యాన్ని నియంత్రించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ రామలింగారెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ వైఎస్ఆర్సిపి మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, మాజీ దృశ్యకలాల డైరెక్టర్ సునీత అమృతరాజ్, జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవనగర్ భాష,నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, అసెంబ్లీ లీగల్ గ్రీవెన్స్ అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్, క్రిస్టియన్ మైనారిటీ అసెంబ్లీ అధ్యక్షుడు మనోజ్ , వైసిపి అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు హుస్సేనమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హైమావతి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నంద్యాల మండలం వైసీపీ అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేష చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి ,సుబ్బలక్ష్మి, శాదిక్ భాష, సర్పంచులు కోటిరెడ్డి, రామసుబ్బయ్య రఘురామిరెడ్డి, ఐజయ్య, సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్స్ మునయ్య కన్నమ్మ జాకీర్ హుస్సేన్, లక్ష్మీనారాయణ, పూన్న శేషయ్య, వైసీపీ నాయకులు, గన్ని కరీం, కిరణ్ కుమార్ సాయిరాం రెడ్డి ,రహంతుల్లా పార్థుడు, ఎద్దు రవి, జలీల్, కాల్వ నాగరాజు, చాణిక్య రాజు, మూలసగరం భాస్కర్ రెడ్డి, మధు గౌడ్, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై పంజా.

### కాలుష్యంపై సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప సమరం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 13:**
వరుసగా కురుస్తున్న వర్షాలు ఒక పక్క గ్రామం చుట్టూ మాగాణి పంట పొలాలు మరో పక్క ఉండటం వల్ల దోమలు స్వైర విహారం చేయడానికి ప్రయత్నిస్తుండగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప కాలుష్య నివారణ చర్యలతో ముందుగానే పంజా విసురుతున్నారు.ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా ఏదో ఒక గ్రామాలలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్న నేపథ్యంలో కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పారిశుధ్య నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు.సీజనల్ వ్యాధులకు కారణమవుతున్న దోమలను నియంత్రించేందుకు కోటపాడు గ్రామంలో వాడవాడలా కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు.సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రిస్తే వ్యాధులు తగ్గిపోతాయనే అభిప్రాయంతో దోమల నివారణకు ఉక్కుపాదం మోపుతున్నారు.వ్యాధులు ప్రభలక ముందే ముందు జాగ్రత్త చర్యగా పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తూనే దోమల పై దండ యాత్ర చేస్తున్నారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలు మురికి నీటి ప్రవాహంలలో నీరు నిలువ ఉండకుండా దోమలు బ్యాక్టీరియా లార్వాలపై శానిటేషన్ కెమికల్ తో పాటు పాగింగ్ స్ప్రే ద్వార ఉక్కుపాదం మోపుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని ప్రజల ఆరోగ్య రక్షణకు అభివృద్ధికి అధిక ప్రాదాన్యత ఇస్తున్నానని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు.గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంతవరకు అభివృద్ధి సంక్షేమం ఆరోగ్యం అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. పంచాయతీ సెక్రెటరీ మనోహర్. గ్రామ నాయకులు వంకదార సుబ్బా సత్యనారాయణ స్పష్టం చేశారు.

# న్యాయ దేవత సాక్షిగా ప్రారంభమైన జస్టిస్ గవాయి న్యాయ పోరాటం.

**న్యాయదేవతకు దండేసి ప్రారంభించిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్.**

**పెద్ద ఎత్తున జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ శ్రేణులు పాల్గొని న్యాయ దేవత విగ్రహం నుండి సాయిబాబా నగర్ మీదుగా నూనెపల్లి ఫ్లైఓవర్ మీదుగా కలెక్టరేట్ దిబంధించిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు.**

**నల్ల జెండాలతో నిండిపోయిన కలెక్టరేట్ ప్రాంగణం.-నిరసనలతో హెూరెత్తించిన ఉద్యమకారులు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ గవాయి పై లాయర్ రూపంలో అగంతకుడు బూటు విసరడాన్ని తీవ్రంగా పరిగణించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జస్టిస్ గవారి దళితులు కాబట్టే ఆయనను అవమానపరిచే విధంగా ఒక దేశాన్ని అత్యున్నత న్యాయస్థానంలో చెప్పు విసరడాన్ని సహించని మాన్యశ్రీ మందకృష్ణ మాది గారు దక్షిణ భారతదేశంతో పాటు భారతదేశ వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా అన్ని తెలుగు రాష్ట్రాలలోని కలెక్టరేట్ల ముందర ఈరోజు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్ట్ ఆవరణలో ఉన్న న్యాయదేవత విగ్రహానికి పూలమాలవేసి పెద్ద ఎత్తున లాయర్లు ఈ నిరసన ర్యాలీని ప్రారంభించడం జరిగింది గేటు బయట నుంచి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ సాయిబాబా నగర్ మీదుగా నూనెపల్లి ఫ్లైఓవర్ మీదుగా పెద్ద ఎత్తున కలెక్టరేట్ కు చేరుకొని అక్కడ నల్ల జెండాలతో నిరసన తెలియజేసి పెద్ద ఎత్తున తమ బాధను ఆవేదనను ఈ ప్రభుత్వానికి సమాజానికి తెలపడం జరిగింది. ఈ ర్యాలీ అనంతరం గౌరవ నంద్యాల జిల్లా డిఆర్ఓ గారు వినతిపత్రం తీసుకొని ఈ సమాచారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ముఖ్యలకు పంపుతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు ముచ్చర్ల నరసింహులు మాదిగ గారు, జాతీయ నాయకులు చిలక రాబిన్సన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాడ బెనర్జీ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షులు జి శివనారాయణ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వల్లంపాటి అనిల్ మాదిగ గారు, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కాకరవాడ పుల్లన్న మాదిగ, లాయర్ జీవన్ మాదిగ, లాయర్ వకిరి రామచంద్ర మాదిగ, లాయర్ శ్రీనివాసులు మాదిగ, లాయర్ మధు మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ శెట్టి గారు, రాష్ట్ర నాయకులు గద్దల సామేలు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి ద్వారకొండ నరసింహులు మాదిగ, మరో అధికార ప్రతినిది బోడెన్మనూరు రాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ నంద్యాల నాయకులు బన్నీ మాదిగ, బి బాల నర్సింగ్, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతి నిది దర్గయ్య, ప్రభకర్ మాదిగ వాకరం, ఎంఎస్పి జిల్లా నాయకులు కే పి ఓబులేసు మాదిగ, సీనియర్ నాయకులు కోలా కళ్యాణ్ మాదిగ ,పూల వెంకట సుబ్బన్న మాదిగ,మేకల దస్తగిరి మాదిగ, దస్తగిరి మాదిగ ,నాగేశ్వరరావు మాదిగ మరియు వివిధ మండలాల నుంచి మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం.

**నంద్యాల జిల్లా పర్యటనకు పీఎం నరేంద్రమోడీనీ మరోమారు ఆహ్వానించిన సీఎం చంద్రబాబు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 13:** న్యూ ఢిల్లీలో సోమవారం సాయంత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమైయ్యారు. ఈ నెల 16 వ తేది గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నంద్యాల జిల్లా పర్యటన ఖరారు అయింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనీ కలుసుకునే ముందు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ ఎంపీలు డాక్టర్ బైరెడ్డి శబరి, లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత ప్రధాన మంత్రితో సమావేశమై మరో మారు నంద్యాల జిల్లా పర్యటనకు, శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆహ్వానించి, ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు వివరించారని టీడీపీ వర్గాలు తెలిపాయి. రాయలసీమ సమస్యలు, నంద్యాల జిల్లా ప్రధాన సమస్యలు, శ్రీశైల దేవస్థానం భవిష్యత్ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి ద్వారా చేకూరే నిధులు, హామీలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించి, ప్రధానమంత్రికి విన్నపాలు అందజేశారు.

# డాక్టర్ చిత్తలూరి మణిదీప్ కు ఉత్తమ పరిశోధన పత్ర స్వర్ణ పతకం

**20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ మణిదీప్.**

**యువ వైద్యుల విభాగంలో ఉత్తమ పరిశోధన పత్రం.**




విజయవాడలో 20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో యువ పరిశోధన పత్రం విభాగంలో బంగారు పతకం అందుకుంటున్న డాక్టర్ చిత్తలూరి మణిదీప్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హెూటల్ లో గత మూడు రోజులుగా జరిగిన సంయుక్త 20 వ దక్షిణ భారతదేశ,43 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మణిదీప్ "స్ఫీనాయిడ్ సైనస్ శస్త్ర చికిత్స" లపై యువ వైద్యుల విభాగంలో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రంగా యువ విభాగంలో బంగారు పతకానికి ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి,ముక్కు, గొంతు వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ అప్పారావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రెహమాన్, డాక్టర్ కృష్ణ కిషోర్, డాక్టర్ కుమార్ చౌదరి లు ఈ పురస్కారాన్ని డాక్టర్ మణిదీప్ కు సదస్సు ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ మణిదీప్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ లు అభినందించారు.

# నాణ్యత, నమ్మకానికి చిరునామా అన్సర్ జ్యువెలర్స్

**న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ మెగా ఎగ్జిబిషన్ ను నేడు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల లాంటి ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో, అత్యాధునిక డిజైన్లతో ఆభరణాల ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. "అన్సర్ జ్యువెలర్స్ ఎల్లప్పుడూ నాణ్యతతో కూడిన, నమ్మకమైన బంగారాన్ని, డైమండ్స్ ను వినియోగదారులకు అందిస్తుందని, మార్కెట్‌లో పోల్చుకుంటే అతి సరసమైన ధరలకే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బంగారు ఆభరణాలను అందించడం అన్సర్ జ్యువెలర్స్ యొక్క ప్రత్యేకత అన్నారు . ప్రస్తుతం వెడ్డింగ్ సీజన్ దృష్ట్యా కొత్త కొత్త డిజైన్లను, వెరైటీ ఆభరణాలను తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా, వజ్రాభరణాలలో అద్భుతమైన కలెక్షన్స్ ఉన్నాయని, నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇక్కడ ఏర్పాటు చేసిన సరికొత్త ఆఫర్లతో కూడిన డిజైన్స్ ను సందర్శించాలని, కొనుగోలు చేయాలని మంత్రి ఫరూక్ కోరారు. అన్సర్ జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ సేల్ లో ప్రత్యేక రాయితీలు, డిస్కౌంట్లు కూడా ఉన్నాయని తెలిపారు.

## ప్రధాని గారు వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణపై స్పష్టమైన ప్రకటన చెయ్యాలి :ఎంవిఆర్పీఎస్ డిమాండ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:** మనదేశ ప్రదాని నరేంద్రమోడీ వాల్మీకుల చిరకాల కోరిక ఎస్టి పునరుద్ధరణ కార్యాచరణ పై స్పష్టమైన ప్రకటన చెయ్యాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర న్యాయ సలహాదారులు లాయర్ బోయ సుబ్బారాయుడు లు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలో ముఖ్యనేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 లో అసెంబ్లీలో వాల్మీకులను ఎస్ టి లుగా పునరుద్ధరించేందుకు అన్ని విధాలుగా అర్హులు అని తీర్మానం చేసి కేంద్రానికి పంపితే 2018 లోనే రెండు పర్యాయాలు కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థలైన ఆర్.జి.ఐ ఎస్సీ ఎస్టీ కమీషన్లు సవరణల పేరుతో వెనక్కు పంపటం జరిగింది,2019 తరువాత ప్రభుత్వం మారటం,మళ్ళీ 2023లో అసెంబ్లీలో తీర్మానం చేసినా ఎక్కడి గొంగళి అక్కడే ఉండిపోయింది,అయితే 2019 లో కర్నూల్ వచ్చిన ప్రధానివాల్మీకుల గురించి మాట్లాడుతూ ఎప్పటినుండో మీరు ఇబ్బంది పడుతున్నారు.మీ సమస్య ,మీ బాధలు మాకుతెలుసు నన్ను నమ్మండి మీకు న్యాయం చేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చినా స్పందన లేదని,ఈ నెల 16న ఉమ్మడి కర్నూల్ జిల్లా పర్యటనకు వస్తున్న గౌరవ ప్రధాని వాల్మీకుల ఎస్టి పునరుద్దరణపై కార్యాచరణ చేపట్టి పార్లమెంట్ లో ఆమోదం పొందేలా చేస్తానని స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కూడా అసెంబ్లీలో తీర్మానం విషయం,రాష్ట్రంలో 6 దశబ్దాలుగా వాల్మీకులు చేస్తున్న ఉద్యమాలు వారు నష్టపోయిన మేము ఆర్థిక,సామాజిక,రాజకీయంగా నష్టపోయిన విధానం,రాష్ట్రంలో ప్రాంతీయ విభేదం,పక్కరాష్ట్రం కర్ణాటకలో వాల్మీకులు %ూ% లుగా ఉన్నవిషయాలు కూలంకుసంగా వివరించి వారిని మెప్పించి పార్లమెంట్ లో ఆమోదం పొందేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఎంవిఆర్పీఎస్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పరమేష్,సహాయ కార్యదర్శి మల్లికార్జున మండల నాయకులు బాలహుసేన్ ,బొగ్గులై ఎంవిఆర్పీఎస్ నేతలు టైలర్ శేఖర్,కేశవ, పట్టణ నాయకులు ఆర్ఎంపి మధు,యూత్ నాయకులు నిఖిల్, ఎన్జీవోస్ కాలనీ ఎంవిఆర్పీఎస్ నాయకులు రాంపుల్లయ్య,రమణ,మనోజ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకు లక్ష కోట్ల పెట్టుబడులు.. ఉపాధి, ఉద్యోగావకాశాలు.!

## జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:**
ఇంధన, ఆహారశుద్ధి,పర్యాటక రంగాలలో భారీగా పెట్టుబడులు పెట్టందుకు ముందుకు వస్తున్న దిగ్గజ సంస్థలు.తాజగా రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వం.
ఈ పెట్టుబడులతో 67,000 మందికి దక్కనున్న ఉపాది, ఉద్యోగావకాశాలు.ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సులభతర వ్యాపార విధానాలతో ఆంధ్రకు భారీగా పెట్టుబడులు తరలి వస్తున్నాయి. వేలాది మంది రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయి.

**చరిత్ర సృష్టించిన భారతీయ రైల్వే రంగం!**
అమెరికాను అధికమించు ప్రపంచంలోనే 2వ అతిపెద్ద సరుకు రవాణా సంస్థగా అవతరణ.
ఆర్థిక సంవత్సరం 2024-25లో 1.6 బిలియన్ టన్నులను రవాణా చేసిన భారతీయ రైల్వే సంస్థ.
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ రైల్వే రంగం సరికొత్త చరిత్రను సృష్టించింది. సరుకు రవాణాలో 2వ స్థానాన్ని అధిరోహించింది.

**ఆయుష్ కళాశాలల నిర్మాణానికి ముందడుగు!**
రూ.210 కోట్లతో ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద కళాశాలలు, రాయలసీమలో ఒక యూనానీ కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు.
అలాగే ఆయుష్ వైద్య సేవల విస్తరణకు ఈ ఏడాది రూ.166 కోట్లు మంజూరు చేసే%శీ%దుకు ఆమోదం తెలిపిన మోడీ ప్రభుత్వం.
యువతకు ఆయుర్వేద వైద్య విద్యను చేరువ చేసేందుకు, ప్రజలకు ఆయుర్వేద వైద్యాన్ని సులభంగా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయి.రైతుల కోసం భారీ పేటుబడి ప్రతి సంవత్సరం రూ.24,000 కోట్లు!

**%వార్షిక బడ్జెట్ కేటాయింపు రూ.24,000 కోట్లు.**

1.7 కోట్ల మంది రైతులకు లభిస్తుంది ప్రతక్షయ ప్రయోజనం.
గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త వేగన్ని ఇచ్చే పథకం.
ఆంధ్ర నుంచి అల్లూరి, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చేకూరనున్న లబ్ది.
రైతుల ఆదాయంలో పెరుగుదల, గ్రామీణ భారతదేశంలో కొత్త శక్తి.
అన్నదాతల ఆదాయం పెంచడమే లక్ష్యంగా, గ్రామీణ భారతాన్ని బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది.
పంట పొలాలకు సాగునీరు అందిచడమే లక్ష్యంగా మరో ముందడుగేసిన ఎన్డీఏ ప్రభుత్వం రూ.136.29 కోట్లతో అమిద్యాల, కొట్టాలపల్లి ఎత్తిపోతల పథకాలు నిర్మించాలని నిర్ణయం.
అలాగే మైలవరం డ్యాం, మిడ్ పెన్నార్ డ్యా%శీ% మరమ్మతులు చేసందుకు సన్నాహాలు.
ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కొత్తగా సాగునీటి ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకొస్తుంది.
ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, అద్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, కృష్ణ గౌడ్, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు.

# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?

**అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్ధం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధ్ర, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.




# ప్రధాని రాకతో కర్నూలుకు దేశ వ్యాప్తంగా గుర్తింపు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి టీజీ భరత్

### సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ సభపై కర్నూలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం

**కర్నూలు అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అందరి చూపు కర్నూలుపై ఉంటుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ నగరంలోని ఎం.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాగేశ్వర రావు యాదవ్, జనసేన నాయకుడు అర్షద్, బీజేపీ నాయకుడు సూర్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. సభకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేదలకు లాభం కలుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్ గా చేస్తున్నామని చెప్పారు. ప్రధాని రాకతో కర్నూలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నారు. పెట్టుబడిదారులు ఇక్కడికి తరలివస్తారని అన్నారు. ఇందుకు నాయకులు అందరూ సహకరించాలని.. సభను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.

అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జిఎస్టి సంస్కరణల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని చెప్పారు. 16వ తేదీన జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంట్లో పండుగ అనుకొని ప్రతి ఒక్కరూ సభకు తరలి రావాలని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వంలో కర్నూలుకు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పరిశ్రమలు వస్తాయని తెలిపారు. యువత ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా ఇక్కడే ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జీఎస్టీ సభకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించి మంత్రి భరత్

**కర్నూల్,అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జిఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.



# ఏపీ సమాచార శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్

అమరావతి, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ నూతన కమిషనర్‌గా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇంతకు ముందు ఈ పదవిలో ఉన్న హిమాన్షు శుక్లాను ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఆ స్థానంలో తాత్కాలికంగా ప్రఖర్ జైన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ప్రభుత్వం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.ఎస్. విశ్వనాథన్‌ను ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన విశ్వనాథన్ గతంలో అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, అలాగే ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా సేవలందించారు. ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శాఖ కార్యకలాపాలు, విధుల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌ను అభినందించారు.



# డ్రైవర్ హత్యపై కోట వినుత స్పందన...!

### తాను నిర్దోషినంటూ వీడియో విడుదల

శ్రీకాళహస్తి **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇన్‌చార్జ్ వినుత కోట, తన డ్రైవర్ రాయుడు హత్య కేసుపై సోమవారం ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. తాను నిర్దోషినని, తనపై కుట్ర జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెన్నైలో ఉన్నట్లు తెలిపిన ఆమె, పుట్టెడు దుఃఖంతో ఈ వీడియో చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కేసులో తాను జైలుకు వెళ్లినప్పటికీ, తనను ఒక హంతకురాలిగా చిత్రీకరిస్తూ జరుగుతున్న ప్రచారమే తనను తీవ్రంగా బాధిస్తోందని వినుత ఆవేదన చెందారు. “నేను నా డ్రైవర్‌ను హత్య చేయలేదు. ఈ కేసులో నా ప్రమేయం లేదని కోర్టులో రుజువు చేసుకుని, క్లీన్ చిట్‌తో బయటకు వస్తాను” అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో లక్షల రూపాయల జీతాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, హత్యలు చేసే మనస్తత్వం తనది కాదని ఆమె స్పష్టం చేశారు.ఈ కేసు విచారణ దశలో ఉన్నందున దీనిపై ఎక్కువగా మాట్లాడలేనని వినుత తెలిపారు. తాను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు ప్రయత్నించానని కూడా ఆమె గుర్తుచేశారు. తనపై జరిగిన కుట్రలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో త్వరలోనే మరో వీడియోను ప్రజల ముందుకు తీసుకొస్తానని వినుత కోట వెల్లడించారు.

# పోలీస్ శాఖను మూసేయడం మంచిది

### ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా

### పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం

అమరావతి, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారని ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

# కొత్త మద్యం పాలసీపై పిటిషన్

### విచారణ 2వారాలకు వాయిదా

హైదరాబాద్, **అక్టోబర్ 13ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై ఆబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.



# గెలుపు ముంగిట టీమిండియా!




## తెగ కష్టపడ్డ టీమిండియా బౌలర్లు

మూడు రోజుల్లో ముగిసిపోతుందని అనుకున్న రెండో టెస్టుని నాలుగో రోజు దాకా తీసుకొచ్చింది వెస్టిండీస్.. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవడమే కష్టమనుకుంటే.. ఏకంగా 121 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. 311 పరుగుల వద్ద 9వ వికెట్ పడితే ఆఖరి వికెట్ తీసేందుకు 22 ఓవర్లు పాటు ఆపసోపాలు పడింది భారత జట్టు.. జాన్ కాంపెల్, షై హోప్ సెంచరీలకు తోడు జస్టన్ గ్రీవ్స్, జేడన్ సీల్స్ ఆఖరి వికెట్‌కి జోడించిన 79 పరుగుల భాగస్వామ్యం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 118.5 ఓవర్లు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, 390 పరుగులకి ఆలౌట్ అయ్యింది.తొలి ఇన్నింగ్స్ భారత జట్టు 518/5 పరుగులు చేయగా వెస్టిండీస్ 248 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 270 పరుగులు వెనకబడిన వెస్టిండీస్, నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ పెట్టింది.. వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ 40 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా మూడేసి వికెట్లు తీశాడు. 33 ఓవర్లు బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా ఒకే వికెట్ పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కి ఓ వికెట్ దక్కాయి.భారత జట్టు ఈ ఏడాది టెస్టుల్లో 10 సెంచరీలు అప్పగించింది. గత ఏడాది కూడా భారత్‌పై ప్రత్యర్థి బ్యాటర్లు 10 సెంచరీలు చేశారు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆడిన 8 ఏళ్లలో భారత జట్టు... ఏ ఏడాది కూడా టెస్టుల్లో 10, అంతకంటే ఎక్కువ సెంచరీలు ఇచ్చింది లేదు.. వెస్టిండీస్ జట్టు, నేపాల్ చేతుల్లో టీ20 సిరీస్ ఓడి, ఇండియాలో అడుగుపెట్టింది. అలాంటి టీమ్‌పైన 10వ వికెట్ తీసేందుకు జస్ప్రిత్ బుమ్రా, జడేజా, సిరాజ్ వంటి స్టార్లు, సీనియర్ బౌలర్లు ఉన్న టీమ్.. తెగ కష్టపడడం చూసి టీమిండియా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. వెస్టిండీస్‌పైనే ఇలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి టీమ్స్‌తో మ్యాచుల సమయంలో పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

**సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన**

**విజయానికి మరో 58 పరుగుల దూరం**

**వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్**

**వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..**

వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహోప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో




ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహోప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసి పోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది. కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహోప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీర్రె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వార్రికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారికంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. జైడెన్ సీల్స్‌ను బుమ్రా ఔట్ చేయడంతో వెస్టిండీస్ పోరాటం ముగిసింది.

# కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత 18 సీజన్లుగా ఆడుతున్న ఆటగాళ్లను తీసుకుంటే, ప్రస్తుతం ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే మిగిలి ఉన్నారు. 44 ఏళ్ల ధోని గత సీజన్‌లో %జూఖ% జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి 5 సంవత్సరాలు అయింది. కానీ, గత 5 ఐపీఎల్ సీజన్లలో ధోనీ ఆడుతూనే ఉన్నాడు. రాబోయే 19వ సీజన్‌లోనూ ధోనీ ఆడతారని సిగ్నల్ ఇచ్చారు. అయితే అతను కెప్టెన్‌గా ఉంటాడా.. లేదా వికెట్ కీపర్‌గా కొనసాగుతాడా అనేది తెలియాల్సి ఉంది. అతని కెప్టెన్సీలో ఇప్పటి వరకు 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గింది చెన్నై సూపర్ కింగ్స్ జట్టు. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గత రెండు సంవత్సరాలుగా జట్టుకు ప్రభావవంతమైన ఆటగాడిగా ఉన్నాడు. అతను ఓపెనింగ్ స్లాట్‌లో స్థిరమైన ఆటగాడు. అదే సమయంలో, రాబోయే 2026 సీజన్ రోహిత్ శర్మ భవిష్యత్తును నిర్ణయించే సిరీస్ అవుతుంది. ప్రస్తుతం అతని వయస్సు 38 సంవత్సరాలు. అతని కెప్టెన్సీలోనూ ముంబయి జట్టు 5 ట్రోఫీలను గెలుచుకుంది. మరోవైపు, విరాట్ కోహ్లీ 2022 నుండి అంటే గత 4 సీజన్లలో ఓపెనర్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ గత ఏడాది తన తొలి ఐపీఎల్ ట్రోఫీని కూడా ముద్దాడాడు. ట్రోఫీ గెలిచిన తర్వాత ఏడ్చిన విరాట్ కోహ్లీ.. ఇంకా చాలా ఏళ్లు ఆట కొనసాగించాలని భావించాడు. ఈ పరిస్థితిలో 2026కి ముందు విరాట్ కోహ్లీ ఆర్సీబీ తో తన కాంట్రాక్ట్‌ను పొడిగించలేదని వార్తలు వినిపిస్తున్నాయి. దీని అర్థం అతను ఆర్సీబీతో ఎక్కువ కాలం ప్రయాణించకూడదని అనుకుంటున్నారట. త్వరలోనే విరాట్ కోహ్లీ అన్నీ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఓ క్రికెట్ విశ్లేషకులు తన వ్యక్తిగత సోషల్ మీడియాలో ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తాజాగా వచ్చిన సమాచారం మేరకు 2026కు సంబంధించి విరాట్ కోహ్లీ బ్రాండ్ ఒప్పందాన్ని కొనసాగించడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ లేకుండానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రాబోయే ఐపీఎల్‌కు సిద్ధమవుతుందని ప్రచారం జోరుగా జరుగుతోంది. అలాగే, గత సీజన్‌లో కెప్టెన్సీని విరాట్ కోహ్లీకి ఇస్తామని మేనేజ్‌మెంట్ చెప్పిన క్రమంలో అందుకు దాన్ని తిరస్కరించినట్లు సమాచారం. కొత్త కెప్టెన్‌గా రజత్ పటిదార్‌ను ఎంపిక చేయమని సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. 2024లో భారత జట్టు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌కు కూడా తాను రిటైర్మెంట్ ప్రకటించారు విరాట్ కోహ్లీ. దీని అర్థం విరాట్ కోహ్లీ వన్డేలు.. ఐపీఎల్‌లో మాత్రమే ఆడతాడని. 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు విరాట్ కోహ్లీ ఆడటం కూడా సందేహమే. అలాంటప్పుడు, విరాట్ కోహ్లీ వన్డేలు ఆడే వరకు ఐపీఎల్‌లో ఆడతాడు. అతను దాని నుండి రిటైర్ అయితే, అతను ఐపీఎల్ నుండి కూడా రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2027లో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2028 ఐపీఎల్ సీజన్ కు ముందు మెగా వేలం జరగనుంది కాబట్టి, ఆ సమయంలో




విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. అందువల్ల, విరాట్ కోహ్లీ 2026, 2027 ఐపీఎల్ సీజన్లలో ఆడతాడని ఆశించవచ్చు.

# దిగ్గజాలను వెనక్కనెత్తిన మంధానా




వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా టీమిండియా బ్యాటర్‌గా స్మృతి మంధానా నిలిచింది. 2025 మహిళల ప్రపంచ కప్ 13వ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా అర్ధ శతకం (80 పరుగులు) చేసింది. ప్రతికా రావల్‌తో కలిసి 155 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధానా వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు చేసిన విషయంలో విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్‌ను కూడా అధిగమించింది. భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 330 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ కు వరుసగా రెండో ఓటమి ఓదురైంది.విరాట్ కోహ్లీ , వివియన్ రిచర్డ్స్ వన్డే క్రికెట్‌లో 5,000 పరుగులు చేయడానికి 114 ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే స్మృతి మంధానా వన్డే కెరీర్‌లో 112వ ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు పూర్తి చేసింది. మంధానా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు పూర్తి చేసింది. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ స్టెఫానీ టేలర్ పేరిట ఉంది, ఆమె 129 ఇన్నింగ్స్‌లలో ఐదు వేల పరుగుల మార్క్ చేరుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ రికార్డులను పరిశీలిస్తే, స్మృతి మంధానా అత్యంత వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ విషయంలో బాబర్ ఆజం (97 ఇన్నింగ్స్‌లు), హషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు) మాత్రమే మంధాన కంటే ముందున్నారు. మంధానా 112 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగ్గజాలైన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు (114 ఇన్నింగ్స్)లను అధిగమించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1,000 %ాణ×% పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి మహిళా క్రికెటర్ స్మృతి మంధానా. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో మంధాన ఈ ఘనత సాధించింది. ఈ విషయంలో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ రెండో స్థానంలో నిలిచింది. ఆమె 1997లో చేసిన 970 పరుగులు ఇప్పటివరకూ అత్యధికం. మంధానా ఈ ఏడాది వన్డేల్లో 4 సెంచరీలు చేసి తన బ్యాట్ తో రఫ్ఫాడిస్తోంది. ఈ క్రమంలో 2025లో అత్యధిక వన్డే పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా నిలిచింది.

# సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన జాన్ క్యాంప్‌బెల్

వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ టీమిండియాపై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి జట్టుకు భారీ ఊరటనిచ్చాడు. 173 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీని పూర్తి చేసిన క్యాంప్‌బెల్.. ఆ మైలురాయిని సిక్సర్ కొట్టి అందుకోవడం విశేషం. ఈ సెంచరీ వెస్టిండీస్‌కు చాలా కీలకం. ఎందుకంటే, తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ అయిన విండీస్.. ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఈ సెంచరీ బాగా ఉపయోగపడింది.జాన్ క్యాంప్‌బెల్‌కు తన టెస్ట్ కెరీర్‌లో తొలి సెంచరీ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇందుకోసం అతను ఏకంగా 6 సంవత్సరాలు, 25 టెస్ట్ మ్యాచ్‌లు, 50 ఇన్నింగ్స్‌ల పాటు ఎదురుచూశాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అతను మూడు సార్లు హాఫ్ సెంచరీలు సాధించినా, వాటిని సెంచరీగా మలచలేకపోయాడు. కానీ, భారత గడ్డపై రెండోసారి ఆడుతూ ఈ అరుదైన ఘనతను సాధించాడు. అంతకుముందు 2019లో లక్నోలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఆడిన టెస్ట్‌లో అతని అత్యధిక స్కోరు 55 పరుగులు. ఢిల్లీ టెస్ట్ సెంచరీ కంటే ముందు అతని బెస్ట్ టెస్ట్ స్కోరు 68 పరుగులు మాత్రమే.జాన్ క్యాంప్‌బెల్ ఢిల్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మాత్రమే కాదు, తన సహచర బ్యాటర్ షే హోప్‌తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు ఏకంగా 295 బంతుల్లో 177 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ కీలకమైన, భారీ భాగస్వామ్యం కారణంగానే ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం అంచున ఉన్న వెస్టిండీస్ జట్టు ఆ




ప్రమాదం నుంచి సులభంగా బయటపడగలిగింది. వారి ప్రదర్శన వెస్టిండీస్‌ను పోటీలో నిలబెట్టింది.జాన్ క్యాంప్‌బెల్ 199 బంతుల్లో 115 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అతను ఔట్ కావడంతో, వెస్టిండీస్ మూడో వికెట్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో ఇది క్యాంప్‌బెల్‌కు మొదటి సెంచరీ అయినప్పటికీ, అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇది రెండో సెంచరీ. అంతకుముందు వన్డే ఫార్మాట్‌లో అతను స్కాట్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 10 పరుగులకే వెనుదిరిగిన క్యాంప్‌బెల్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి జట్టుకు కీలకమైన ఆధిక్యాన్ని అందించడంలో సహాయపడ్డాడు.

# కెప్టెన్‌గా గిల్ చెత్త రికార్డ్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. 13 ఏళ్ల తర్వాత ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించి బ్యాటింగ్‌కు దిగిన తొలి కెప్టెన్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. వెస్టిండీస్‌తో న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో గిల్ ఈ చెత్త ఫీట్‌ను నమోదు చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో టీమిండియాకు 270 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. వెంటనే వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించిన టీమిండియాకు ఆ జట్టు నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది.తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసిపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో




వెస్టిండీస్ బ్యాటర్లు ఔట్ చేసేందుకు తీవ్రంగా కష్టపడ్డారు. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో భారత బౌలర్ల కష్టాలు రెట్టింపు అయ్యాయి. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహోప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో రాణించారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 177 పరుగులు జోడించారు. కాంప్‌బెల్‌కు ఇదే తొలి టెస్ట్ సెంచరీ కాగా.. 8 ఏళ్ల తర్వాత షైహోప్ మరో శతకాన్ని అందుకున్నాడు.ఈ ఇద్దరి సూపర్ బ్యాటింగ్‌తో వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆధిక్యాన్ని అధిగమించి.. మళ్లీ బ్యాటింగ్ చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించి నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం ఇది ఐదోసారి మాత్రమే. ఇప్పటి వరకు మొత్తం 41 సార్లు ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించిన టీమిండియా.. నాలుగు సార్లు మాత్రమే నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగింది.

# ఒక్క ముద్దు సన్నివేశం లేదు

## తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్దూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకుఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ఎ÷-లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్దూ అన్నారు.






# ఆనంద్ దేవరకొండ..తక్షకుడు

బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

# నేషనల్ క్రష్ ట్యాగ్.. షిఫ్ట్ ?

నేషనల్ క్రష్ అంటే చాలు.. ఎవరికైనా రష్మిక మందన్న పేరు వెంటనే గుర్తుకొస్తుంది. నార్త్ టు సౌత్.. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ తో దూసుకుపోతున్న అమ్మడు.. కొన్నాళ్లుగా నేషనల్ ట్యాగ్ తో సందడి చేస్తోంది. ఇప్పుడు ఆ ట్యాగ్ షిఫ్ట్ అవుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో అదే ట్రెండ్ అవుతోంది. కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ సప్త సాగరాలు దాటి మూవీతో తెలుగు సినీ ప్రియులకు చేరువైన విషయం తెలిసిందే. తన అందం, అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకెళ్తున్నారు. వరుస ఛాన్సులు అందుకుని జోరు మీద ఉన్న ఆమె.. త్వరలోనే జూనియర్ ఎన్టీఆర్ మూవీతో టాలీవుడ్ లోకి రానున్నారు. రీసెంట్ గా రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచిన కాంతార చాప్టర్ 1లో యువరాణి పాత్రలో అదరగొట్టారు. కనకవతిగా అమ్మడి యాక్టింగ్ కు అంతా ఫిదా అయ్యారు. యువరాణిగా చూపించిన గాంభీర్యానికి అట్రాక్ట్ అయ్యారు. క్లైమాక్స్ లో తనలోని టాలెంట్ మొత్తాన్ని బయటపెట్టి ఒక్కసారిగా తనవైపునకు అందరి దృష్టిని తిప్పుకున్నారనే చెప్పాలి. దీంతో ఇప్పుడు అంతా ఆమెను నేషనల్ క్రష్ అని పిలుస్తున్నారు. సోషల్ మీడియాలో కొన్ని గంటలుగా ఆ విషయాన్ని హ్యాష్ ట్యాగ్ తో ట్రెండ్ చేస్తున్నారు. ఇంకొందరు నెటిజన్లు.. రష్మిక ఫస్ట్ నేషనల్ క్రష్ అయితే రుక్మిణీ వసంత్ సెకండ్ నేషనల్ క్రష్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అమ్మడు పాన్ ఇండియా హీరోయిన్ అంటూ కితాబిస్తున్నారు. ఇక రుక్మిణీ వసంత్ విషయానికొస్తే.. కన్నడ మూవీ బీర్బల్ త్రయం మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత అప్పుడో ఇప్పుడు ఎప్పుడో సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చింది అమ్మడు. కానీ సూపర్ హిట్ మూవీ సప్త సాగరాలు దాటితో తెలుగు ఆడియన్స్ కు చేరువైంది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు రుక్మిణి. ఇటీవల కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ మదరాసితో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన నటనతో ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న డ్రాగన్ మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కన్నడ స్టార్ హీరో యష్ టాక్సిక్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు మరిన్ని సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.





# సంక్రాంతికి వస్తున్నాం హిందీలో రీమేక్

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మి' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు.తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అఖండ 2 కోసం పండిట్ మిశ్రా బ్రదర్స్

తెరపై నందమూరి బాలకృష్ణ తాండవం చేస్తూ శత్రు సంహారం చేస్తుంటే, నేపథ్యంగా గంభీర స్వరంలో వినిపించే సంస్కృత శ్లోకాలు ప్రేక్షకుల్లో ఉగ్రూతలూగించే అనుభూతిని కలిగిస్తాయి. అదే అనుభూతిని మళ్లీ పునరావృతం చేయడానికి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ సన్నద్ధమవుతున్నారు.'అఖండ 2: తాండవం' సినిమా కోసం తమన్ ప్రత్యేకంగా పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదర ద్వయాన్ని రంగంలోకి దింపారు. సంస్కృత శ్లోకాలు, వేదమంత్రాల పఠనంలో నిష్ణాతులైన వీరి స్వరాలు సినిమాలోని బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌కి ఆధ్యాత్మికత, మహిమాన్వితత కలగజేస్తాయన్న నమ్మకంతో తమన్ ఈ ప్రయత్నం చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది.బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆధ్యాత్మికతతో కూడిన యాక్షన్ విజువల్ స్పెక్టకిల్‌గా తెరపైకి రానుంది. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమర్పకురాలు ఎం. తేజస్విని నందమూరి.సినీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమన్ స్వరంలో శక్తిమంతమైన సంగీతం, మిశ్రా బ్రదర్స్ వేదోచ్చారణలు, బోయపాటి దర్శకత్వ దృక్పథం కలిసి ఈసారి బాక్సాఫీస్ వద్ద మరో అఖండ స్థాయిలో తాండవం చేయబోతున్నాయని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' ట్రైలర్ కు భారీ రెస్పాన్స్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె-ర్యాంప్'. ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విడుదలైన కొద్ది సమయంలోనే యూట్యూబ్‌లో 33 లక్షలకు పైగా వ్యూస్‌ను, 86 వేలకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుని సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న ఈ స్పందన సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటించింది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌పై శివ బొమ్మాక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రముఖ సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, రవీంద్ర రాజా సంభాషణల రచయితగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. దీపావళికి థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

